# ఈత కోసం వెళ్లి మృత్యువాత పడ్డ యువకుడు



యాలాల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి యలల మండల పరిధిలోని ముఖందా పూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు యలల ఎస్సై విటల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తారాబై రతన్ దంపతులకు ఒకే కుమారుడు ప్రస్తుతం ఆయన పాలిటెక్నిక్ రెండో సంవత్సరం విద్యను అభ్యసి స్తున్నాడు విద్య అభ్యసన చేస్తున్నాడు దసరా పండుగ సందర్భంగా గ్రామంలోకి రావడం జరిగింది సరదాగా ఆదివారం మధ్యాహ్నంసునీల్ 17 సంవత్సరాలు ఈతకు వెళ్లడం జరిగింది. దీంతో చెరువులో మునిగి మృత్యువాత పడ్డట్లు తెలిపారు విషయంతో

3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 6, అక్టోబర్ 2025
www.prajajyothinews.com



# ప్రజల ప్రాణాలతో.. చెలగాటం

**ప్రజల ప్రాణాలు రోడ్లలో కాదు ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కరుగుతున్నాయి**

**నిద్రపోతున్న ప్రభుత్వం, రోడ్ల శాఖ !**

మోమిన్ పెట్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) మోమిన్ పేట్ మండలం పరిధిలోని పల్లెపల్లె రోడ్లు ప్రమాదాలకు కేంద్రబిందువులుగా మారాయి. వర్షాలు పడినప్పుడల్లా రోడ్లు గుంతలతో నిండిపోతూ, చిన్న వాహనాల నుండి బస్సుల దాకా ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. కొన్నిచోట్ల రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి, పక్కనున్న పొలాల్లోకి వాహనాలు జారిపడుతున్న ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయిప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారురోడ్లు కాదేమో, ఇది మృతి బాటలా మారింది” అని మండిపడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం ఫోటోలకు మాత్రమే పనులు చూపిస్తున్నారు

3 లో..

## రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డి నియామకం

**- జాగృతి అభివృద్ధి కోసం కృషి చేస్తా**




2 లో..

## బస్సు చార్జీలు పెంచి పేదల జేబుకు చిల్లు పెడుతున్న ప్రభుత్వం

- మహిళలకు ఉచితం అంటూ మరోపక్క చార్జీలు పెంచి వసూలు చేస్తున్నారు
- ఉపాధి కోసం జంట నగరాల్లో ప్రయాణించే పేదలపై భారం మోపడం సరికాదు
- జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం బస్సు చార్జీలు పెంచి ఉపాధి కోసం జంట నగరాల్లో ప్రయాణించే పేదలపై భారం మోపడం సరి కాదని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని (ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్) బస్సుల్లో ఒక్క స్టేజికి ఏకంగా రూ. 5 నుంచి రూ. 10 వరకు అదనపు ఛార్జీ వసూలు (నేటి నుండి) చేయటమంటే పట్టణ ప్రజల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటమేనని అన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే ఈ సమయంలో ప్రయాణికుడి పై ప్రతి నెల మరింత అదనపు భారం మోపడం అత్యంత దుర్మార్గమని రేవంత్ రెడ్డి తీసుకునే ప్రతి నిర్ణయం పేదల జేబులను కొల్లగొట్టేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసి బారాన్ని మరో రూపంలో సామాన్య ప్రయాణికుల మీద మోపి వారి నడ్డి విరచాలని చూడడం సరికాదని ఓ పక్క ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించి మరో పక్క అదనపు ఛార్జిల రూపంలో వసూలు చేస్తుంటే ఇక ప్రజలకు ఉచితంగా చేసిందేముందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సామాన్యుడి ప్రయాణం మీద ప్రభుత్వం మోపనున్న ఈ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



# మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**జలమండలి,రెవెన్యూ అధికారులు**
**జంట జలాశయాలకు మరోసారి భారీ వరద**
**హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల నుండి నీటి విడుదల**
**గండిపేట జలాశయం నుండి 8 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల**
**జలాశయానికి 3,200 క్యూసెక్కు ఇన్ఫ్లో రాగా, అవుట్ లో 2,886 క్యూసెక్కులు**
**హిమాయత్ సాగర్ జలాశయం నుండి 2 గేట్లు,3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల**
**జలాశయానికి 900 క్యూసెక్కులు ఇన్ఫ్లో రాగా, అవుట్ ఫ్లో 1,981 క్యూసెక్కులు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు. మళ్లీ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు వరద ఉధృతి పెరగడంతో మరోసారి జలాశయాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. గండిపేట (ఉస్మాన్ సాగర్) జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 పీట్లు, ప్రస్తుత నీటిమట్టం 1789. 20కి చేరింది దీంతో గండిపేట జలాశయం 8 గేట్లను, 3 ఫీట్ల మీద పైకి ఎత్తి 2886 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763. 50 ఫీట్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763. 75 ఫీట్లు, దీంతో జలమండలి అధికారులు 2గేట్లను, 3 పీట్ల మీద పైకి ఎత్తి 1981 క్యూసెక్కుల నీటిని మూసి లోకి విడుదల చేశారు. దీంతో మూసి దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ వరద పెరిగే ప్రమాదం ఉన్నందున జలమండలి గేట్లను మరింత తెరిచే అవకాశం ఉన్నందున మూసి పరివాహక ప్రాంతాలకు దూరంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.

# రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కప్పాటి పాండురంగా రెడ్డి నియామకం

**- జాగృతి అభివృద్ధి కోసం కృషి చేస్తా**

**మహేశ్వరం, అక్టోబర్ 05, (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని నగరంలోని జాగృతి ప్రదాన కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తనను రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించనందుకు పూల బోకేను అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. తనతో పాటు మహేశ్వరం నియోజకవర్గ జాగృతి ఇంచార్జీ నియమితులయిన అందుగుల సత్యనారాయణ,రంగారెడ్డి జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, జాగృతి రాష్ట్ర కమిటీ సభ్యులు కోల శ్రీనివాస్, అర్చన సేనాపతి నాయకులు ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,రవి నాయక్ సుజాత అర్చన సేనాపతి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షురాలు తనకు అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా



కృషి వచేస్తాని తెలిపారు. కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షురాలు తనకు అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా కృషి వచేస్తాని తెలిపారు.

# ఐల శ్రావణ్ కుమార్ గౌడ్ దశదినకర్మకు హాజరైన ఎంబి కృష్ణ యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** మాజీ జిపిటి మాసబ్ ట్యాంక్ కాలేజ్ అల్యూమిని అధ్యక్షులు ఐల శ్రావణ్ కుమార్ గౌడ్ ఆదివారం పైగా ప్యాలెస్ బేగంపేట్ దశదినకర్మ హాజరైన టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్ . పవనసుత శ్రవణ్ కుమార్





గౌడ్ మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించెను ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్ సాల్మన్ కమల్ వినోద్ కుమార్ యాదగిరి యాదగిరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలనీని సందర్శించి మాస్క్ లైట్లను పెట్టించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 05,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ విజన్ శేషాద్రి నగర్ కాలనీ పార్కుస్థలంలో కాలనీని సందర్శించి స్వయంగా విరాళంగా అందించిన మాస్క్ లైట్లనుఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డిఏర్పాటు చేయించారు. అనంతరం కాలనీ సభ్యులు వారు మాట్లాడి మిగిలిన రోడ్డు పనుల గురించి చర్చించారు. ఆ పనులు వేగంగా పూర్తి చేస్తామని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే, కాలనీలో జరుగుతున్న సామాజిక వ్యతిరేక కార్యకలాపాల గురించి, ఉదాహరణకు కాలనీ పార్క్ లాక్ కొల బడటం, స్టార్టర్ బాక్స్ నష్టం వంటి సంఘటనలను కాలనీవాసులు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది, ఈ సమస్యను తక్షణం పరిశీలిస్తారని ఈ రకమైన సంఘటనలను మానిటర్ చేయడానికి రోటేటింగ్ కెమెరా త్వరలో ఏర్పాటు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అమృత శశాంక్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామములో సారీస్ అఫ్ ఇండియా ఎక్సహిబిషన్ సందర్భంగా ఆదివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరత నాట్య కళాకారులూ అమృత శేషాంక్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి,శ్లోక, దుర్గ కృతి,రుక్మిణి కౌతం, శ్లోకా ంజలి,వర్ణం, దేవర్ణమా,శారదా స్తుతి,రవాణా స్తోత్రం,మంగళం అంశాలను అమృత శేషాంక్, భార్గవి, కృతిక, వైష్ణవి డిక్సీట్, స్నేహ,అశ్విని, వైష్ణవ శాస్త్రి,వైష్ణవి పి బి,లిషిత,సానిక,శ్రేయ, మార్ఘిలిని,గాయత్రి,అనికా, లితిక్ష,కారుణ్య లు ప్రదర్శించి మెప్పించారు.

# కొండాపూర్ శ్రీరామ్ నగర్ లో ఘనంగా దుర్గమాత నిమజ్జనం వేడుకలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ, బ్లాక్ లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా అమ్మవారికి ఉత్సవాలు జరుపుతున్నామని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని మహిళ సంఘాలు ఒకే కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని. ఈ సందర్భంగా నృత్యాలు,మేళతాళాలతో ఊరేగింపు నిర్వహిం చారు. ఈ లాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని. ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాయాసింగ్,విజయలక్ష్మి. ఆదిలక్ష్మి,చంద్రకళ, దేవిక,వరాలు,భాగ్య,కుమారి . మునావతి,పద్మ కాలనీ వారు పాల్గొన్నారు.



## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ నుమాన్ అలీ**





**బషీరాబాద్ అక్టోబర్ 05 ప్రజా జ్యోతి**బషీరాబాద్ మండల కేంద్రంలో ఆర్.ఎం.పి డాక్టర్ జయరాం చారి హాస్పిటల్ పక్కన ఉన్న ఇల్లు రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలి ఒక వ్యక్తి పై ఇంటి గోడా పడడంతో స్థానికంగా నివాసం ఉంటున్న ఇద్దరు అబ్దుల్ ఖదీర్, తులసి, చూసి వ్యక్తిని కాపాడడం జరిగింది. విషయం తెలుసుకున్న బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు ఈ సందర్భంలో ఎస్ఐ మాట్లాడుతూ వర్షం కురిసే సమయంలో పాత ఇండ్లలో పురాతన గదులలో నివాసం చేయరాదని వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అత్యవసరం ఉంటేనే బయటికి రావాలి, వాగులు, వాడుకలు, కరెంటు స్తంభాల దగ్గర చిన్నపిల్లలు ఎవరు వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు



**మోమిన్ పేట్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి వెంకట్ పుట్టినరోజు వేడుకలు ఏజేఆర్ ఫంక్షన్ గార్డెన్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండలం బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈత కోసం అని వెళ్లి మృత్యువాత పడ్డ యువకుడు



**యాలాల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** యలల మండల పరిధిలోని ముఖందాపూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు యలల ఎస్సై విటల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తారాబై రతన్ దంపతులకు ఒకే కుమారుడు ప్రస్తుతం ఆయన పాలిటెక్నిక్ రెండో సంవత్సరం విద్యను అభ్యసస్తున్నాడు విద్య అభ్యసన చేస్తున్నాడు దసరా పండుగ సందర్భంగా గ్రామంలోకి రావడం జరిగింది సరదాగా ఆదివారం మధ్యాహ్నంసునీల్ 17 సంవత్సరాలు ఈతకు వెళ్లడం జరిగింది. దీంతో చెరువులో మునిగి మృత్యువాత పడ్డట్లు తెలిపారు విషయంతో ముకుందాపూర్ గ్రామంలో విషాద చాలు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలోని చిన్న పెద్దలు అందరూ దుఃఖసాగరంలో మునిగారు మంచి విద్య అభ్యసించి తండ్రులతోపాటు గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని అందరూ ఆశించడం జరిగింది. కానీ అనుకోని సంఘటన వలన ఆ విద్యార్థి మృతి చెందడంతో గ్రామస్తుల ఆశలతో పాటు తల్లిదండ్రులకు పెద్ద విషాదాన్ని నెలకొల్పింది ఈ దసరా పండుగ ముక్తాపూర్ గ్రామానికి కల్చరన్నట్లుగా గ్రామస్తులు పేర్కొంటున్నారు యువకుడు చనిపోవడంతో గ్రామస్తులు చిన్నలు పెద్దలు అందరూ కన్నీటిపర్వతం అయ్యారు నిరాశలైన తల్లిదండ్రులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఈ సందర్భంగ ముకుందాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడుసాయిలు మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ రాజు గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్రంగా ఆందోళన గురయ్యారు ఇటువంటి సంఘటన జరగడం బాధాకరంగా ఉందని గ్రామస్తులు పాటు మాజీ ప్రజాప్రతిని కూడా బాధను వ్యక్తం చేశారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి ఎండ ఎగరవేస్తాం

**-వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయం**

**-తాండూరు మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జీ బాలేశ్వర్ గుప్తా**



**తాండూరు అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :-** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి ఘనవిజయం అభ్యర్థులు ఘన విజయం సాధిస్తుందని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జి, యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్థానిక సంస్థలు, ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపీ స్థానాలకు జరిగే ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు బరిలో ఉంటారని చెప్పారు. ఇప్పటికే జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థి బరిలో ముగ్గురుఅభ్యర్థులు పోటీలో ఉన్నారని ప్రకటించారు. జిల్లాలోని 20 మండలాలకు చెందిన జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులలో ఇప్పటికే 10 మండలాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లు ప్రస్తావనలో ఉన్నాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా చైర్పర్సన్ స్థానాన్ని బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం కోసం తీవ్రంగానే కృషి చేస్తుందన్నారు. బిజెపి పార్టీలో గ్రూప్ తగాదాలు లేవని అందరం కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ఇది కేవలం జిల్లా స్థాయి సమావేశం మాత్రమే అని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు బలమైన అభ్యర్థులను నిలిపేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. బిజెపి పార్టీలో పనిచేసిన ప్రతి కార్యాకర్తకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మనోహర్, బాలి శివకుమార్, పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జంటుపల్లి వెంకట్, ఎస్సీ మోషే నాయకులు,తాండూరు మండల బిజెపి ఇన్చార్జి అధ్యక్షుడు వడ్ల విజయకుమార్, తాండూరు పట్టణ మాజీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, తాండూరు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

**ప్రజల ప్రాణాలు రోడ్లలో కాదు ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కరుగుతున్నాయి**

**నిద్రపోతున్న ప్రభుత్వం, రోడ్ల శాఖ !**





**మోమిన్ పెట్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండలం పరిధిలోని పల్లెపల్లె రోడ్లు ప్రమాదాలకు కేంద్రబిందువులుగా మారాయి. వర్షాలు పడినప్పుడల్లా రోడ్లు గుంతలతో నిండిపోతూ, చిన్న వాహనాల నుండి బస్సుల దాకా ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. కొన్నిచోట్ల రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి, పక్కనున్న పొలాల్లోకి వాహనాలు జారిపడుతున్న ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయిప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారురోడ్లు కాదేమో, ఇది మృతి బాటలా మారింది” అని మండిపడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం ఫోటోలకు మాత్రమే పనులు చూపిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు ప్రతిరోజు స్కూల్‌కి వెళ్ళేటప్పుడు ప్రమాద భయంతో బయల్దేరుతున్నారు. రైతులు పంటను మార్కెట్‌కు తీసుకెళ్లే పరిస్థితి లేక మోసపోతున్నారు. ఆంబులెన్స్‌లు కూడా ఈ రోడ్లలో ఇరుక్కుపోయి ప్రాణాలు రక్షించలేకపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా, వాహనాలు దెబ్బతింటున్నా ప్రభుత్వం మాత్రం మూగవేషం వేస్తోంది. అభివృద్ధి పేరిట కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయంటూ చెప్పుకుంటున్నా, నేలపై మాత్రం ఒక్క ఇంచు కూడా మెరుగుదల కనపడడం లేదు. ప్రజల ప్రాణాల కంటే కాగితాలపై రోడ్లు వేసే పాలన ఇది ఎక్కడికి దారి తీస్తుంది? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై స్పందించి రోడ్లను మరమ్మతు చేయకపోతే, పెద్ద స్థాయి ప్రజా ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలు రోడ్లలో కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యంలో కరుగుతున్నాయి

## పలు శుభకార్యాలలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**-చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే**



**తాండూరు అక్టోబర్ 5 ప్రజా జ్యోతి: –** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో జరిగిన పలు శుభకార్యాలలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి,శ్రీశైల్ రెడ్డి పలువురు నేతలతో కలిసి పాల్గొన్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణం వినాయక కన్వెన్షన్ లో పెద్దేముల్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి మనువడు నిఖిల్ రెడ్డి,ఐశ్వర్య రెడ్డిల కుమారుడు త్రిశూల్ రెడ్డి డోలా రోహణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు త్రిశుల్ రెడ్డి ని ఆశీర్వదించారు. అలాగే బషీరాబాద్ మండలం రెడ్డిఘనాపూర్ కు చెందిన రామకృష్ణ గౌడ్ తాండూరు పట్టణంలోని సాయిపూర్ లో నూతనంగ నిర్మించిన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి, పట్టణ శివారులోని కింగ్ ప్యాలెస్ లో పట్టణానికి చెందిన సూరజ్ సింగ్ ఠాకూర్ మనుమడి డోలరోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, వీరేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, బంధువులు అభిమానులు కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి వివేక్ వెంకటస్వామి 96వ జయంతి కార్యక్రమం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 05 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర మాజీ మంత్రివర్యులు నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన ఎంతో కృషిచేసి,తెలంగాణ కోసం కేంద్రన్ని ఒప్పించి తెలంగాణ ఏర్పాటుకు ఎంతో కృషిచేసిన వ్యక్తి కీర్తిశేషులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి 96వ జయంతి వేడుకను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ఎస్టీ సెల్ నాయకులు నరసింహ నాయక్,శివరాం నాయక్,ఉమాపతి రెడ్డి,పుట్ట యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కొకటం శివశంకర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్,చేవ్వ యాదయ్య,కృష్ణయ్య,పరిగి రాములు,రాము,గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.